

### గ్రీవెన్స్ డే దరఖాస్తులను త్వరగా

# పరిష్కరించాలి

- అధికారులకు కలెక్టర్ వీపీ.గౌతమ్ ఆదేశం
- ప్రజల నుంచి అర్జీలు స్వీకరణ

**ఖమ్మం, మే 22-కెరటం న్యూస్:**

గ్రీవిన్స్ డే దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి, త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అధికారులను ఆదేశించారు. సోమవారం "గ్రీవెన్స్ డే" ను పురస్కరించుకుని ఐడిఓసి లోని సమావేశ మందిరంలో కలెక్టర్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులను పరిష్కారానికి ఆదేశాలిస్తూ, ఆయా శాఖాధికారులకు కలెక్టర్ ఫార్వార్డ్ చేశారు.

ఈ సందర్భంగా కల్లూరు మండలం చెన్నూరు గ్రామం నుండి జక్కుల తిరుపతమ్మ, తాను బిఎస్సి నర్సింగ్ పూర్తి చేసినట్లు, ఎంఎల్ హెచ్ పి ఉద్యోగం కోసం దరఖాస్తు చేసినట్లు, తన దరఖాస్తును పరిశీలించి, ఉద్యోగం ఇప్పించగలందులకు కోరగా, జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిని పరిశీలించి, తగుచర్య తీసుకొనవాల్సినదిగా ఆదేశించారు. ఖమ్మం నుండి ఎస్కె. మాదార్ సాహెబ్, ఆర్టీసీ కాంప్లెక్స్‌లో వాటర్ వాటిల్స్ అధిక ధరలకు అమ్ముతున్నట్లు ఫిర్యాదు మిగతా 2లో..



### దశాబ్ది ఉత్సవాలను ఘనంగా

# నిర్వహించాలి

- కలెక్టర్ వీపీ. గౌతమ్

**ఖమ్మం, మే 22-కెరటం న్యూస్:**



జూన్ 2, దశాబ్ది రాష్ట్ర అవతరణ దినోత్సవాలను ఘనంగా నిర్వహించాలని, ఇందుకు పటిష్ట కార్యాచరణ చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం ఐడిఓసి లోని సమావేశ మందిరంలో అధికారులతో దశాబ్ది రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల నిర్వహనపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ది అవతరణ దినోత్సవ వేడుకలను జూన్ 2 నుండి 21 రోజుల పాటు చేపట్టుటకు నిర్ణయించిందని, ఈ మేరకు జిల్లాలో కార్యాచరణ చేయాలన్నారు. ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. వివిధ శాఖలచే గత తొమ్మిదేళ్లలో సాధించిన ప్రగతిపై ఎగ్జిబిషన్ లు, స్టాళ్లను ఏర్పాటుచేసి, ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఉన్నత పాఠశాలల్లో పుస్తక ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని, ప్రదర్శన అనంతరం ఆయా పాఠశాలలకు ఆయా పుస్తకాలు వితరణ చేసేలా ప్రణాళికలు చేయాలన్నారు. పిల్లలకు ఇచ్చే విధంగా ఏ ఏ పుస్తకాలు అవసరమో గుర్తించాలన్నారు. పబ్లిక్ రీడింగ్ రూమ్ ల క్రింద జిల్లాలో 152 ప్రైమరీ పాఠశాలలకు పుస్తకాలు వచ్చినట్లు, వీటిని త్వరితగతిన పిల్లలకు అందుబాటులో తేవాలన్నారు. ప్రతి శాఖ నుండి కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు స్నేహాలత మొగిలి, ఎన్. మధుసూదన్, ట్రెయిని ఐపీఎస్ అవినాష్ కుమార్, జిల్లా రెవిన్యూ అధికారిణి ఆర్. శిరీష, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కెరటం (సామాన్యుడి ఆయుధం) న్యూస్
మంగళవారం 23, మే 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ



### కాలానుగుణంగా వ్యవసాయ పనులు

# చేపట్టాలి..

- రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు
- విత్తన పంపిణీపై వ్యవసాయ అధికారులు, విత్తన డీలర్లతో సమీక్ష

**ఖమ్మం, మే 22-కెరటం న్యూస్:**

వ్యవసాయ కాలాన్ని అనుసరించి, వ్యవసాయ పనులను చేపట్టాలని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు అన్నారు. సోమవారం ఐడిఓసి లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తో కలిసి, వ్యవసాయ అధికారులు, విత్తన డీలర్లతో విత్తన పంపిణీపై చైర్మన్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్షేత్ర స్థాయిలో కావాల్సిన విత్తనాలు నాణ్యమైనవి, సకాలంలో అందించే బాధ్యత అధికారులపై ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యవసాయం పై ప్రత్యేక శ్రద్ధ వున్నదని ఆయన తెలిపారు. పచ్చి ఎరువు విత్తనాలు ఇండెంట్ ప్రకారం జిల్లాకు చేరుతాయన్నారు. అధిక దిగుబడి రావాలంటే ఏ రకమైన విత్తనాలు వాడాలో రైతులకు అవగాహన కల్పించాలన్నారు. పచ్చి ఎరువు విత్తనాల విషయంలో ఖమ్మం జిల్లా ప్రతి సంవత్సరం మొదటి స్థానంలో ఉన్నట్లు, ఈ సంవత్సరం మొదటి స్థానంలో వుండేలా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులను చైతన్య పరచి సొసైటీలు, మిగతా 2లో..

### ఉత్సావాలు సరే.. ముందు పంట నష్ట

# పరిహారం ఇవ్వండి

- కంట్లో కన్నీళ్ళు.. గుండెల్లో ఆందోళన
- రైతులు ఉద్యమాల్లో ఎలా పాల్గొంటారు?
- సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా

**ఖమ్మం, మే 22-కెరటం న్యూస్:**

తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాలకు ముందు ముఖ్యమంత్రి ప్రకటించిన పంట నష్ట పరిహారం డబ్బులు వెంటనే రైతుల ఖాతాల్లో వేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జూన్ 2 నుండి 20 రోజుల పాటు తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర మంత్రివర్గం తీర్మానించటమే కాకుండా వందల కోట్ల రూపాయలు ఖర్చు చేయటానికి కేటాయింపులు చేశారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు వారంలో పరిహారం యిస్తామని స్వయంగా మిగతా 2లో..

## గ్రీవెన్స్ డే దరఖాస్తులను త్వరగా

# పరిష్కరించాలి

(మొదటిపేజీ తరువాయి..)

చేయగా, ఆర్టీసీ డిఎం ను విచారించి చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. మధిర మండలం మాటూరు గ్రామం నుండి గొల్లమందల ముత్తయ్య, ఎస్సి సొసైటీ భూమికి సంబంధించి, సర్వేనెంబర్ 955 లో 0.20 ఎకరాలను సాగుచేసుకుంటున్నట్లు, అట్టి దానిని సర్వే చేశారు కానీ ఆన్లైన్లో నమోదు చేసులేదని తగుచర్యకై కోరగా, మధిర తహసీల్దార్ కు విచారణకై కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం రిక్కా బజార్ నుండి టి జ్యోతిలక్ష్మి, తాను ధాంసలాపురం సర్వే నెం. 12 నందు 104.22 చదరపు గజాలు భూమి కొన్నట్లు, అట్టి భూమిలో 54.22 చదరపు గజాల్లో రైల్వే బ్రిడ్జి వేసే క్రమంలో వాగును మళ్లించారని, కావున అట్టి భూమికి పరిహారం ఇప్పించుటకుగాని, వేరే చోట ప్లాట్ కేటాయించుటకు గాను కోరగా, ఆర్ అండ్ బి ఇంజనీరును పరిశీలించి, తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. వైరా మండలం తాటిపూడి గ్రామం నుండి సిహెచ్. వెంకటేశ్వర్లు తాను 95 శాతం వికలాంగుడినని, ఆసరా పెన్షన్ మంజూరుకు కోరగా, డిఆర్డీవో ను తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం నుండి దుగ్గిరాల వెంకన్న, తనకు డబల్ బెడ్ రూం ఇల్లు మంజూరుకు కోరగా, తహసీల్దార్ ను పరిశీలనకై కలెక్టర్ ఆదేశించారు. పెనుబల్లి మండలం మండాలపాడు నుండి కోటగిరి శ్రీదేవి, సర్వేనెం. 2/ఇలో తనకు చెందిన 15 కుంటల భూమిని ఇరుప్రక్కల వారు ఆక్రమించినట్లు, న్యాయం కొరకు కోరగా, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్ ను విచారణకు కలెక్టర్ ఆదేశించారు. సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి నుండి బానోతు శంకర్, బానోతు అనిల్ లు సర్వే నెం. 548 లో ఉన్న 14.17 గుంటల భూమిని



గిరిజనేతరులు ఆక్రమించినట్లు, ఎల్ టిఆర్ భూ బదలాయింపు నిషేధ చట్టం ప్రకారం కేసు నమోదుకు కోరగా, తహసీల్దార్ కు పరిశీలనకు కలెక్టర్ ఆదేశించారు. వేంసూరు మండలం రామన్నపాలెం గ్రామ ప్రజలు నల్లకుంట చెరువు శిఖం భూమిని కొందరు ఆక్రమించినట్లు, ఆక్రమనదారులపై చర్యలకు కోరగా, తహసీల్దార్ కు విచారణకు ఆదేశించారు. ఖమ్మం రూరల్ మండలం పొలిశెట్టిగూడెం నుండి అప్పలరాజు, సర్వే నెం. 772లో 2 ఎకరాల ప్రభుత్వ భూమిని అక్రమంగా సాగుచేసుకుంటున్నారని, వారిపై చర్యలకు కోరగా, తహసీల్దార్ ను పరిశీలించి, తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు స్నేహాలత మొగిలి, ఎన్. మధుసూదన్, శిక్షణా ఐపీఎస్ అవినాష్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారిణి శిరీష, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కాలానుగుణంగా వ్యవసాయ పనులు

# చేపట్టాలి..

(మొదటిపేజీ తరువాయి..)



పిఏసిఎస్‌లు అమ్మకం ప్రారంభించాలన్నా రు. డిమాండ్ ఉన్న రకాలకు కొరత లేకుండా చూడాలన్నారు. ప్రతి రకం పరీక్షల అనంతరం తెప్పించాలన్నారు. లాభసాటిగా ఉన్న రకాలపై రైతులతో చర్చించి, మంచి రకాలు పండించి, ఎక్కువ ఆదాయం పొందేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఆలస్యంగా విత్తడం వల్ల, ఆలస్యంగా పంట చేతికి వస్తుందని, దీంతో అకాల వర్షాలు, ప్రకృతి వైపరీత్యాల తో నష్టం సంభవించి, రైతులు నష్టపోతారని అన్నారు. మార్చి నెలాఖరు నాటికి పంట మొదలుపెట్టాలన్నారు. యాసంగి, వానాకాలం సీజన్లను అడ్వాన్స్ చేసుకోవాలన్నా రు. ఎన్ఎస్ పి కాల్వ నీటిని బట్టి విత్తడం చేయడం ద్వారా చివరి ఆయకట్టు రైతులు ఆలస్యంగా విత్తడం చేస్తున్నా రన్నారు. సాగునీటి గురించి వేచియుండక, విత్తనా లు నాటాలన్నారు. వ్యవసాయ అధికారులు ఈ దిశగా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. విత్తన అమ్మకాలు ముందస్తుగా ప్రారంభించాలన్నారు. అనుకరణ, పరీక్షలు పాస్ కానీ విత్తనా లు, షాపులు లేకుండా అమ్మే, లేబుళ్లు వేసి అమ్మే విత్తనాలపై నిఘా పెట్టాలని, కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. గతంలో వచ్చిన ఫిర్యాదులపై దృష్టి పెట్టాలని, చిల్లి నర్సరీలపై గట్టి నిఘా ఉంచాలని కలెక్టర్ అన్నారు. ఈ



సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయ నిర్మల, ఎస్బి ఏసీపీ ప్రసన్నకుమార్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారులు, విత్తన డీలర్లు పాల్గొన్నారు.

## ఉత్సావాలు సరే.. ముందు పంట నష్ట

# పరిహారం ఇవ్వండి

(మొదటిపేజీ తరువాయి..)

ముఖ్యమంత్రి ఖమ్మం జిల్లాలో ప్రకటించి రెండు నెలలు అయ్యిందని ఇంత వరకు పరిహారం గురించి మంత్రులు, ఎం.ఎల్.ఎ.లు మాట్లాడటం లేదన్నారు. రైతులకు పరిహారం యివ్వటానికి లేని డబ్బులు సంబురాలకు ఎలా వచ్చాయన్నారు. దశాబ్దంలో శతాబ్దం అభివృద్ధి అంటున్నారు కానీ, దశాబ్దంలో వేల కోట్ల రూపాయల పంట నష్టం జరిగితే పైసా యివ్వలేదన్నారు. రాష్ట్రంలో పంటల బీమా పథకమే లేదన్నారు. కంట్లో కన్నీళ్ళు, గుండెల్లో



బండెడు బాధతో వున్న రైతులు సంతోషంగా

ఉత్సవాలలో ఎలా పాల్గొంటారని ఆయన ప్రశ్నించారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యం రైతులు, మొక్కజొన్న రైతులు నెలల తరబడి పడిగాపులు కాస్తున్నారని, వర్షాలతో పంటలు తడిచిపోతుంటే ఆందోళన చెందుతున్నారని, కాంటాలు, ట్రాన్స్‌పోర్ట్ లేక రైతులు అరిగోస పడుతుంటే ఉత్సవాలు ఎలా నిర్వహిస్తారని నిలదీశారు. జూన్ 2వ తేదీకి ముందే నష్ట పరిహారంతో ధాన్యం, మొక్కజొన్న పంటలు మొత్తం కొనుగోలు చేయాలని, రుణ మాఫీ పూర్తిచేయాలని నున్నా డిమాండ్ చేశారు.

# సీఎం కప్‌లో భాగంగా క్రీడలను ప్రారంభించిన మంత్రి పువ్వాడ

### ఆయా క్రీడల్లో విజేతలైన వారికి బహుమతులు అందజేత

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం నందు మున్సిపల్ కార్పొరేషన్ అధ్వర్యంలో సీఎం కప్ 2023 పేరున నిర్వహిస్తున్న పలు క్రీడలలో భాగంగా సోమవారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు ప్రారంభించారు.




ఆర్చరీ, వాలీబాల్, కబడ్డి, ఫుట్ బాల్ ను ప్రారంభించారు. ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం ను అన్ని హంగులతో, క్రీడాకారులకు సకల వసతులు, సౌకర్యాలతో తీర్చిదిద్దామని పేర్కొన్నారు. అన్ని క్రీడలకు కావాల్సిన సౌకర్యాలను కల్పించామని, క్రీడాకారులు వారి క్రీడల్లో పట్టుదలతో ముందుకు సాగాలన్నారు. కేవలం ఒక్క కార్యాలయ భవనం మాత్రమే ఉండి మొత్తం గ్రౌండ్ ఉన్న స్టేడియంలో అనేక సౌకర్యాలు, సేవలు కల్పించి అన్ని క్రీడలకు నిలయంగా మర్చామన్నరు. మండల స్థాయిలో గెలుపొంది జిల్లా స్థాయి క్రీడల్లో పాల్గొనేందుకు వచ్చిన క్రీడాకారులకు, క్రీడల నిర్వహకులకు మంత్ర పువ్వాడ చేతుల మీదగా మేమెంటోస్ అందజేశారు. జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్, మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్ కుమార్, జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్, అదనపు కలెక్టర్ స్నేహలత, జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖర్ శర్మ, జిల్లా క్రీడా అధికారి పరంధామ రెడ్డి తదితరులు ఉన్నారు.

# మీరు ఇల్లు కట్టుకుంటే చూడాలని ఉంది



వనం నాగయ్య, కెరటం న్యూస్

ఖమ్మం జిల్లాలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తానని టియుడబ్ల్యూజే(టీజేఎఫ్) జిల్లా మహాసభలో మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ గారికి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నానని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు అన్నారు. 23 ఎకరాల స్థలాన్ని సాధించడంలో సంకల్పం మాత్రమే తనదని , సహకారం చేసింది మాత్రం ముఖ్యమంత్రి కేసీఆర్ గారు అని, ఈ క్రెడిట్ కేసీఆర్ గారికి దక్కుతుందని మంత్రి అన్నారు. తనకు సహకరించిన మంత్రి హరీష్ రావుకి, జిల్లా ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలం అందిస్తామని, ముఖ్యమంత్రి కేసీఆర్ గారితో మాట్లాడి ప్రత్యేక కోటా కింద గృహలక్ష్మి పథకాన్ని కూడా వర్తింప చేస్తానని టీజేఎఫ్ సన్మాన సభలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు హామీ ఇచ్చారు. టీజేఎఫ్ తో తనకు, బీఆర్ఎస్ పార్టీకి పేగు బంధం ఉన్నదని ఆయన గుర్తు చేసుకున్నారు. తెలంగాణ ఏర్పడి దశాబ్ద కాలం గడిచిన సందర్భంగా జూన్ రెండు నుంచి ఉత్సవాల నిర్వహిస్తున్నామని, 21 రోజులపాటు సాగే ఈ శుభ దినాల్లోనే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల పట్టాలు అందజేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఇంట గెలిచి రచ్చ గెలవాలని సామెత ఉన్నదని, ముందు తాను ఖమ్మం నియోజకవర్గంలో ఇళ్ల స్థలాలను కేటాయించి ఆ తర్వాత ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్నటువంటి జర్నలిస్టులందరికీ సొంత ఇంటి స్థలాలు అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తాను హైదరాబాద్ వెళుతున్నానని రెండు మూడు రోజుల్లో ఖమ్మం జర్నలిస్టులకు సంబంధించినటువంటి అధికారిక ప్రక్రియ జీవో కాపీలు తీసుకొని వస్తానని, వచ్చిన వెంటనే స్థలాన్ని అభివృద్ధి చేసే కార్యక్రమానికి శ్రీకారం చుడదామని మంత్రి పువ్వాడ అజయ్ కుమారన్నారు. అపూర్వ సన్మానం చేసిన టీజీఎఫ్ కు రుణపడి ఉంటారని జర్నలిస్టులు ఇంత పెద్ద ఎత్తున ఒక రాజకీయ నాయకుడికి సన్మానం చేయడం తానెప్పుడూ చూడలేదని పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు.

తాను ఏ లబ్ది ఆశించలేదని , మీ గుండెల్లో స్థానాన్ని మాత్రం పదిలం గా ఉంచితే చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసి సిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, మేయర్ పును కొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, టియుడబ్ల్యూజే టిజెఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, ఐజేయు జాతీయ నాయకులు సాంబశివరావు, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, ప్రశాంత్ రెడ్డి, టెంజూ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, జిల్లా కార్యదర్శి రజి నీకాంత్, టీజేఎఫ్ పట్టణ అధ్యక్షులు రాఘవ, గుద్దేటి రమేష్ , విజేత, భాస్కర్, రామారావు, పాల్గొన్నారు.

## టీజేఎఫ్ సభలో మంత్రి పువ్వాడ..

**సంకల్పం నాది, సహకారం చేసింది ముఖ్యమంత్రి కేసీఆర్**

**డిసెంబర్ 18 నాడు టీజేఎఫ్ సభలో అల్లం నారాయణ కి నేను ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నాను**

**జర్నలిస్టులకు కేటాయించిన స్థలంలో మౌలిక వసతులతో పాటు ఒక కమ్యూనిటీ హాలు, బస్తీ దావఖాన కూడా నిర్మాణం చేసి ఇస్తాం**

**రాష్ట్ర దశాబ్ది అవతరణ ఉత్సవాల్లోనే ఇళ్లపట్టాలిచ్చేందుకు కృషి చేస్తున్నాను**

**ఇంట గెలిచి రచ్చ గెలవాలన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అందరి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే బాధ్యత నేను తీసుకుంటా**

**సీఎం కెసిఆర్‌తో మాట్లాడి జర్నలిస్టులు అందరికీ ప్రత్యేక కోటా కింద గృహలక్ష్మి పథకం ఇప్పిస్తా**



# పివైఎల్ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం

### జూన్ 5,6 తేదీల్లో ఖమ్మంలో రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షులు సి బాబురావు వెల్లడి

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ప్రగతిశీల యువజన సంఘం పిఓఎల్ తెలంగాణ రాష్ట్ర రెండవ మహాసభలను ఖమ్మం నగరంలో జూన్ 5 6 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు ఆహ్వాన సంఘం అధ్యక్షులు సి బాబురావు ఏపీటీఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి తెలియజేశారు ఈ సందర్భంగా జూన్ 5న ఖమ్మం నగరంలోని ధర్నా చౌక్ నుండి భక్త రామదాసు కళాక్షేత్రం వరకు యువజన ప్రదర్శన అనంతరం అక్కడే వేలాది మందితో బహిరంగ సభ జరుగుతుందని ఈ సభలో ప్రముఖ విప్లవ సినీ నటుడు నిర్మాత దర్శకుడైన ఆర్.నారాయణమూర్తి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ నాయకులు సాధినేని వెంకటేశ్వరరావు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే గోవర్ధన్ పి ఓ డబ్ల్యు జాతీయ కన్వీనర్ వి సంధ్య ఐఎఫ్ టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాస్ ఏఐకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శ ఐలయ్య పి వై ఎల్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఏ రాజేందర్ వరదయ్య తదితరులు మాట్లాడతారని తెలిపారు జూన్ 6 న జరిగే ప్రతినిధుల సభలో ప్రొఫెసర్ జి హరగోపాల్ ప్రారంభ ఉపన్యాసం చేస్తారు తెలిపారు. ఈరోజు నెహ్రూ నగర్ లో జరిగిన ప్రెస్ మీట్ బాబురావు తో పాటు స్పర్శ సామాజిక అధ్యయన వేదిక అధ్యక్షులు కాకి భాస్కర్ టి పి టి ఎఫ్ మాజీ నాయకులు టి వేణు ఎస్ పూర్ణచంద్రరావు ఐఎఫ్ టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాస్ పి ఓ డబ్ల్యు నాయకురాలు శోభారాణి కల్పన సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు గిరి ఏఐకేఎంఎస్ నాయకులు తిమ్మిడి హనుమంతరావు సురేష్ తేజ తదితరులు పాల్గొన్నారు

# కేజీబీవీ యుఆర్ఎస్ సిబ్బందిని రెగ్యులరైజ్ చేయాలి

### టీఎస్ యుటిఎఫ్ కలెక్టరేట్ ఎదుట ధర్నాలో దుర్గాభవాని డిమాండ్

ఖమ్మం, కెరటం న్యూస్



అనాధ, వీధి బాలికల విద్య కొరకు 2004 లో ప్రారంభించిన కస్తూరిబా బాలిక విద్యాలయాలు, 2017లో అనాధ బాలుర విద్య కొరకు పట్టణ రెసిడెన్షియల్ స్కూల్స్ లో పనిచేస్తున్న బోధన బోధన, బోధనేతర సిబ్బందిని రెగ్యులర్ చేయాలని సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చావ దుర్గాభవాని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నేడు తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర వ్యాప్తంగా ఇచ్చిన పోరాట పిలుపు మేరకు ఖమ్మం కలెక్టరేట్ ఎదుట %ంన%.షమీ అధ్యక్షతన జరిగిన ధర్నాలో ముఖ్య అతిథిగా పాల్గొన్న దుర్గభవాని మాట్లాడుతూ అనాధ, వీధి బాలబాలికలకు విద్యను అందించడం కోసం 2004లో ఏర్పాటు చేయబడిన కస్తూరిబా బాలిక విద్యాలయాల్లో మరియు అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్స్ లో పనిచేస్తున్న బోధన బోధనేతర సిబ్బందిలో దాదాపు అందరూ మహిళలేనని వారి సేవలను రెగ్యులరైజ్ చేయాలని, అప్పటివరకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలన్న సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి వారి పోస్టు యొక్క కనీస వేతనాన్ని చెల్లించాలని, ఇతర పెండింగ్ సమస్యలను పరిష్కరించమని దుర్గ భవాని డిమాండ్ చేశారు. టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జీవీ నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ కేజీబీవీ యూఆత్ ఎస్ సిబ్బంది సమస్యలు పరిష్కరించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని, ఈరోజున %బాాజ%, ఇంటర్మీడియట్ లలో మంచి ఫలితాలు సాధిస్తున్న హైస్కూలు కళాశాలలు నిర్వహిస్తున్న పరిస్థితుల్లో ఆ మేరకు బోధన బోధనేతర సిబ్బందిని నియమించకపోవడం, అదనంగా మోడల్ స్కూల్ హాస్టల్ నిర్వహించమని, కేర్ టేకర్స్ నియమించకపోవడం సమంజసం కాదని, రెగ్యులర్ ఉపాధ్యాయులకు వర్తించే అన్ని రకాల వేతనాలు సెలవులు అలవెన్సులు కేజీబీవీ,యుఆర్ఎస్ సిబ్బందికి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పారుపల్లి నాగేశ్వరరావు, షేక్ రంజాన్, సురేష్, ప్రశాంతి, రాజకుమారి, కవిత, ఝాన్సీ, రాణి, నరసింహారావు, రంగమ్మ, మహేష్, కేస్యా, మంగీలాల్ పాల్గొన్నారు.



# నూతన దంపతులకు తమ్మినేని ఆశీస్సులు

### మోటాపురంలో వివాహ వేడుకకు హాజరైన తమ్మినేని

నేలకొండపల్లి, కెరటం న్యూస్

మండలంలోని మోటాపురం గ్రామానికి చెందిన సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు గుగులోతు రామచంద్రం కుమారుడు వివాహానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం సోమవారం హాజరయ్యారు. నూతన దంపతులు సాహిత్ నవీన దంపతులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. అనంతరం కుటుంబ సభ్యులతో కాసేపు ముచ్చటించారు. ఈ వివాహ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి, బెల్లం లక్ష్మి, గుగులోతు వీరు నాయక్, ఇంటూరి అశోక్, రసాల కనకయ్య, పగిడికత్తుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ కుటుంబాలకు బీమా భరోసా



### రూ. 2 లక్షల బిఆర్ఎస్ పార్టీ ప్రమాద బీమా చెక్కును అందజేసిన సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య

సత్తుపల్లి, కెరటం న్యూస్

రాష్ట్రంలో టీఆర్ఎస్ సభ్యుల కుటుంబాలకు పార్టీ భరోసాగా నిలిచే కార్యక్రమాన్ని పార్టీ అధినేత కేసీఆర్ గారు ఏర్పాటు చేశారని సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య గారు అన్నారు. పెనుబల్లి మండలంలోని బయన్నగూడెం గ్రామానికి చెందిన వంకాయలపాటి పుల్లారావు రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. పుల్లారావుకు బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం కలిగి ఉండడంతో పార్టీ సమూహ ప్రమాద బీమా నుంచి మంజూరైన రూ. 2 లక్షల చెక్కును సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య గారు మృతుడు భార్య కృష్ణవేణికి అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య గారు మాట్లాడుతూ బిఆర్ఎస్ సభ్యత్వం తీసుకున్న ప్రతి సభ్యుడి కుటుంబానికి 'నేనున్నా'నంటూ సీఎం కేసీఆర్ భరోసాగా నిలిచి వారి కుటుంబాలకు ఆర్థికసాయం అందించేందుకు శ్రీకారం చుట్టారన్నారు. దీనివల్ల ఆ కుటుంబాలకు ఎంతో కొంత పార్టీ ద్వారా ఆర్థికసాయం అందుతుందన్నారు. అంతేగాక ఇలాంటి పథకాలు కేవలం ఒక తెలంగాణ రాష్ట్రంలోనే అమలు కావడం ప్రజల అదృష్టమన్నారు. వీటితోపాటు రైతుబీమా పథకం రైతుల కుటుంబాలకు ఎంతో మేలు కల్పిస్తుందన్నారు. ప్రతి పథకాన్నీ రాష్ట్రంలో ప్రజల ముంగిటకు తీసుకెళ్లిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ గారు మాత్రమేనని అన్నారు. బిఆర్ఎస్ బలోపేతం కోసం నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కనగాల వెంకట్రావు, జడ్పిటిసి చెక్కిలాల మోహన్ రావు, మండల బిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి భూక్యా ప్రసాద్ సర్పంచుల సంఘం అధ్యక్షులు అశోక్, గ్రామ సర్పంచ్ కోమటి శ్రీలేఖ ప్రసాద్, గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పోతురాజు సుమన్, పోలివర్తి సత్యం, బెజావాడ నరసింహ స్వామి, పర్నా వెంకట సత్యం, మల్లాది రవి, తిరుపతయ్య, కోటయ్య, మురళీ తదితులున్నారు.



# రైతులకు తక్షణమే నష్టపరిహారం అందించాలి

## సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్ డిమాండ్

నేలకొండపల్లి, కెరటం న్యూస్

అకాల వర్షంతో పంటలు దెబ్బతిని తీవ్రంగా నష్టపోయిన రైతాంగానికి ముఖ్యమంత్రి తన హామీ ప్రకారం తక్షణమే తగిన నష్టపరిహారం అందించి ఆదుకోవాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, పాలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని చెరువుమాదారం గ్రామంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షంతో పంటలు నష్టపోయి రెండు నెలలు గడుస్తున్నా నేటికీ ముఖ్యమంత్రి తగిన పరిహారం అందించడంలో జాప్యం చేయడం సరైంది కాదన్నారు. అకాల వర్షం తాకిడితో చేతికందిన మొక్కజొన్న, వరి, మామిడి వంటి పంటల దిగుబడులు పూర్తిగా తగ్గిపోవడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ప్రకారం పదివేల రూపాయల పరిహారం అందించి రైతులకు కొంత ఉపశమనం కలిగించాలన్నారు. పార్టీ కార్యకర్తలు గ్రామాలలో ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యల్ని అడిగి తెలుసుకోవాలన్నారు. సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి, ముదిగొండ మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం, మండలకమిటీ సభ్యులు ఏరదేశి నరసింహారావు, బి రెడ్డి యాకయ్య, శాఖ సహాయ కార్యదర్శి ఎస్కే మహమ్మద్, వార్డు మెంబర్ పాలకుర్తి బోడయ్య, నాగవెల్లి తిరుపయ్య, ఎస్ కే మజీద్, ఎస్.కె నవాబ్, పాలకుర్తి ఏసు, సీలం వీరబాబు, పాలకుర్తి బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం నగరాన్ని సుందర నగరంగా తీర్చి దిద్దాం

## రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మం, కెరటం న్యూస్



నగరంలో అన్ని మౌళిక వసతులను కల్పించి ఖమ్మం నగరాన్ని సుందర నగరంగా తీర్చి దిద్దామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తెలిపారు. సోమవారం ఖమ్మం నగరపాలక సంస్థ పరిధి పలు డివిజన్ లలో రూ.60 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా 16వ డివిజన్ దంసలాపురం న్యు కాలనిలో రూ.20 లక్షలతో, 18వ డివిజన్ రామకృష్ణ నగర్ లో రూ.20 లక్షలతో, 19వ డివిజన్ శ్రీరాం నగర్ రోడ్ నెం.1 లో రూ.20 లక్షలతో వి.డి.ఎఫ్ టెక్నాలీజతో సి.సి రోడ్లను నిర్మించడం జరిగిందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా నగరంలో డివైడర్స్, సెంట్రల్ లైటింగ్, జంక్షన్ల నిర్మాణలు పూర్తి చేసి హైద్రాబాదు నగరానికి ధీటుగా నగరాన్ని తీర్చిదిదామన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, కార్పొరేటర్‌లు మెడారపు వెంకటేశ్వర్లు, మందడపు లక్ష్మీమనోహర్, చామకూరి వెంకన్న, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బొమ్మ రాజేశ్వరరావు, కొల్లు పద్మ, స్థానిక ప్రజాప్రతినిధులు అంజిరెడ్డి, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెల పంపిణీ నగదు రూపంలో చేయకపోతే ప్రభుత్వం తగిన మూల్యం చెల్లిస్తుంది

**జియంపియస్ జిల్లా అధ్యక్షులు చింతలచెర్వు కోటేశ్వరావు**

**ప్రకటనలు మాని పంపిణీ నగదు బదిలీ రూపంలో చేయండి**

**జిల్లా కార్యదర్శి తుశాకుల లింగయ్య**

**సమస్యలతో కూడిన వినతి పత్రం కలెక్టర్ కి అందజత - పరిష్కారానికి హామీ**




ఖమ్మం, కెరటం న్యూస్

గొర్రెల పంపిణీ నగదు రూపంలో వెంటనే చేయకపోతే ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని, ప్రకటనలు పక్కన పెట్టి పంపిణీ పై దృష్టి పెట్టాలని గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చింతలచెర్వు కోటేశ్వరావు, తుశాకుల లింగయ్య లు డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టరేట్ ముందు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా గుమ్మా నర్సింహారావు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 10నెలలుగా 40కోట్ల రూపాయలు డిడి లు కట్టించి త్వరలో, త్వరలో అంటూ సినిమా ప్రకటనలు చేస్తున్నారని విమర్శించారు. యాదవ్, కురుమలు ఒక పక్క వడ్డీలు పెరిగి ఇబ్బంది పడుతుంటే మరోపక్క మంత్రులు, అధికారులు చేస్తున్న అమలుకాని ప్రకటనలతో తీవ్ర అసహానానికి గురవుతున్నారని విమర్శించారు. తక్షణమే పంపిణీ నగదు బదిలీ రూపంలో చేయకపోతే ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించారు. అనంతరం డిమాండ్ లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్ కి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తక్షణమే రేపటి నుండి గ్రామాలలో క్యాంపు లు పెట్టి యాదవ్, కురుమలకు కుల ధ్రువీకరణ పత్రాలు అందజేశాయాలని తహశీల్దార్ లను, జాయింట్ డైరెక్టర్ కార్యాలయంలో సిబ్బంది ని పెంచి దరఖాస్తు ఫారాలు వేగంగా అప్ లోడ్ చేయాలని, ఫ్యామిలీ సర్టిఫికెట్ ల స్థానంలో డెత్ సర్టిఫికెట్ ల ను అనుమతించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇతర డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ ధర్నా లో సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు దొంతెబోయిన నాగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు గజ్జి సూర్య నారాయణ, జిల్లా నాయకులు గాయం తిరుపతి రావు, భట్టు నర్సింహారావు, చింతల రమేష్, వెంకటి, కోమటి ప్రసాద్, ఆవుల తిరుపతి రావు, వేల్పుల నర్సింహారావు, వేల్పుల కోటేశ్వరరావు, శీలం రాంబాబు, కొప్పుల వెంకటేశ్వరరావు, పాశం తిరుపతి రావు తదితరులు పాల్గొన్నారు.



# చింతకాని ఎస్‌పై కమిషనర్‌కు సిపిఎం ఫిర్యాదు

ఖమ్మం క్రైం, కెరటం న్యూస్



చింతకాని ఎస్ఐ పొదిల వెంకన్న వివాదాస్పద తీరుపై సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, పలువురు బాధితులతో కలిసి సిపి విష్ణు వారియర్ కు సోమవారం ఫిర్యాదు చేశారు. చింతకాని ఎస్ఐ గా పనిచేస్తున్న వెంకన్న మండలంలో వరస దొంగతనాలు జరుగుతున్న పట్టించుకోకుండా.. ఫిర్యాదు చేసిన బాధితులనే తిట్టటం, అసభ్యకరంగా దూషిం చటం, అవమానించటం లాంటి సంఘటన జరుగుతున్నాయని కమిషనర్ కు ఇచ్చిన ఫిర్యాదులో వారు పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధం గా మండలంలో పలు భూవివాదాల్లో బాధితుల ను బెదిరించడం, ఎలాంటి విచారణ లేకుండా భూ సమస్య లపై కేసులు పెట్టడం లాంటిది అనైతిక చర్యలకు ఎస్సై పాల్పడుతున్నట్లు వారు పేర్కొన్నారు. భూమి వివాదంలో తలదూర్చి ఇరువర్గాల వద్ద పెద్ద మొత్తంలో వసూలు చేసి తమకు అన్యాయం చేస్తున్నట్లు కూడా బాధితులు సీపీ ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. నామ వరం గ్రామానికి చెందిన రైతు పగడాల హరీష్ 15 క్వింటాళ్ల మిర్చి దొంగతనం జరిగిందని ఏడాది క్రితం పోలీస్టేషన్లో ఫిర్యాదు చేసి.. కాళ్లు అరిగేలా ఆరు నెలల పాటు పోలీస్ స్టేషన్ చుట్టూ తిరిగితే కానీ కేసు నమోదు చేశారని కానీ ఆ కేసు పై నేటి వరకు విచారణ లో ఎలాంటి పురోగతి లేదని వాళ్ళు సిపి దృష్టికి తీసుకెళ్లారు. న్యాయం చేయాలని పోలీస్ స్టేషన్కు వెళ్లిన హరీష్ పై ఎస్సై కర్కశంగా మాట్లాడుతూ... నీపైనే కేసు పెడతానని బాధితుడిని బెదిరించారని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. చింత కానికి చెందిన దేశబోయిన వెంకటేశ్వర్లు 1,50,000 విలువ చేసే 100 నాటు కోళ్లు అపహరణకు గురై నట్లు ఫిర్యాదు చేసి... నిందితుడి వివరాలు తెలియచేసినా... సెటిల్మెంట్ మీరే చేసుకోండి అని బాధితులను బెదిరిం చారని ఫిర్యాదుల పేర్కొన్నారు. వందనం, నాగులవంచ గ్రామాల్లో వరుస చైన్ స్నాచింగ్లు, దొంగతనాలు జరిగినా వాటిపై ఎలాంటి విచారణ చేపట్టలేదు. వందనం, గ్రామాల్లో భూవివాదాలు, సివిల్ కేసుల్లో నిబంధనలకు విరుద్ధంగా ఎస్సై ఓ వర్గం వారికి కొమ్ముకాసి పెద్ద ఎత్తున వసూళ్లకు పాల్పడినట్లు బాధితులు సీపీ ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. మండ లంలో శాంతిభద్రతలు పట్టించు కోకుండా కేవలం పోలీ స్ స్టేషన్లో భూదందాలు, సెటిల్మెంట్లు బెదిరించటం, అక్రమార్కుల వద్ద డబ్బులు తీసుకుని బాధితులకు అన్యాయం చేయటం వంటి సంఘటనపై పూర్తి విచారణ చేపట్టి ఎస్సై వెంకన్న పై చర్యలు తీసుకోవాలని వారు కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. స్పందించిన కమిషనర్ విచారణకు ఆదేశిం చినట్టు సిపిఎం నాయకులు తెలిపారు.. ఈ కార్యక్ర మంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు పొన్నం వెంకటే శ్వరరావు., జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వై. విక్రమ్, సిపిఎం మండల కార్యదర్శి మడిపల్లి గోపాలరావు.. మండల కమిటీ సభ్యులు దేశబోయిన ఉపేందర్, బాధితులు పగడాల హరీష్, దేశబోయిన బాబురావు, ఆళ్ల మాధవరావు పర్వతలింగాచారి పాల్గొన్నారు.

# దినసరి వేతన కూలీల దినసరి భత్యం పెంపునకు చర్యలు తీసుకోవాలి

## కలెక్టర్ వి.పి. గౌతమ్

ఖమ్మం, కెరటం న్యూస్

దినసరి వేతన కూలీల దినసరి భత్యం పెంపునకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం ఐడిఓసి లోని కాన్ఫరెన్స్ హాల్లో కార్మిక శాఖ, వివిధ శాఖల అధికారులతో రోజువారి కూలీల దినసరి భత్యం పెంపుపై కలెక్టర్ సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో 800 మంది రోజువారి కూలీలు వివిధ శాఖల్లో పనిచేస్తున్నట్లు తెలిపారు. శాఖల వారిగా ఏ ఏ శాఖలో ఎంతమంది, ఏ ఏ పనులు చేస్తున్నది, వారితో ప్రభుత్వం పై ఎంతభారం పడుతున్నది, వారితో శాఖలో ప్రభావం పై నివేదిక సమర్పించాలన్నారు. ద్రవ్యోల్బణం అంచనా వేసి, దాని ప్రకారం భత్యం పెంపుకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో కార్మిక ఉప కమీషనర్ రమేష్, జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి కె. సత్యనారాయణ, జిల్లా ఉపాధికల్పనాధికారి శ్రీరామ్, కార్మిక సహాయ కమీషనర్ వెంగమాంబ, సహాయ కార్మిక అధికారి శాస్త్రి, ఇర్రిగేషన్, పంచాయతీరాజ్, విద్యుత్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం నగరం సర్దార్ పటేల్ స్టేడియంలో అంతర్జాతీయ స్థాయిలో క్రీడా సౌకర్యాలు



### రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వా అజయ్‌కుమార్

ఖమ్మం, కెరటం న్యూస్

ఖమ్మం నగరం సర్దార్ పటేల్ స్టేడియంలో అంతర్జాతీయ స్థాయిలో క్రీడా సౌకర్యాలు కల్పించడం జరిగిందని, క్రీడాకారులు సద్వినియోగం చేసుకొని ఖమ్మం జిల్లా ఖ్యాతిని రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పథకాలు సాధించి చాటిచెప్పాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వా అజయ్‌కుమార్ అన్నారు. సోమవారం సర్దార్ పటేల్ స్టేడియం నందు నగరపాలక సంస్థ అధ్వర్యంలో చీఫ్ మినిష్టర్ కప్%--%2023 పేరున నిర్వహిస్తున్న పలు క్రీడలలో భాగంగా ఆర్చరీ, వాలీబాల్, కబడ్డి, ఫుట్ బాల్ క్రీడా పోటీలను జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్‌తో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంను అన్ని హంగులతో, క్రీడాకారులకు సకల వసతులు, సౌకర్యాలతో తీర్చిదిద్దామని పేర్కొన్నారు. అన్ని క్రీడలకు కావాల్సిన సౌకర్యాలను కల్పించామని, క్రీడాకారులు వారి క్రీడల్లో పట్టుదలతో ముందుకు సాగాలన్నారు. ఇంతకు ముందు కేవలం ఒక్క కార్యాలయ భవనం మాత్రమే ఉండి మొత్తం గ్రౌండ్ ఉన్న స్టేడియంలో అనేక సౌకర్యాలు, సేవలు కల్పించి అన్ని క్రీడలకు నిలయంగా మర్చామన్నరు. మండల స్థాయిలో గెలుపొంది జిల్లా స్థాయి క్రీడల్లో పాల్గొనేందుకు వచ్చిన క్రీడాకారులకు, క్రీడల నిర్వహకులకు మంత్రి మేమెంటోలనుఅందజేశారు. జిల్లా కలెక్టర్ వి .పి . గౌతమ్ మాట్లాడుతూ ఖమ్మం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో క్రీడాకారులలో ఉత్తేజం నింపేందుకు చీఫ్ మినిస్టర్స్ కప్%--%2023 క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుం దన్నారు. గత వారం రోజులుగా నిర్వహించిన టోర్నమెంట్‌లో వాలీబాల్, కోకో, కబడ్డి అథ్లటిక్స్, ఫుట్‌బాల్ పోటీలలో మండల స్థాయిలో, మున్సిపాలిటీ స్థాయి పోటీలలో 6200 మంది పాల్గొని 1233 మంది క్రీడాకారులు సెలక్షన్ అయి జిల్లా స్థాయి టోర్నమెంట్‌కి రావడం జరిగిందన్నారు. ఇవ్వే కాకుండా జిల్లా స్థాయిలో స్విమ్మింగ్, వెయిట్ లిఫ్టింగ్, టెన్నీస్ క్రీడలు నిర్వహించేందుకు ప్రభుత్వం నిధులు సమకూ ర్చడం జరిగిందన్నారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యుల చొరవతో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యుల హామీ నిధులతో డార్మిటరీ బ్లాక్, ట్రైనింగ్ సెంటర్స్ నిర్మించడం జరిగిం దన్నారు. నైపుణ్యత కలిగిన క్రీడాకారులను గుర్తించి వారికి శిక్షణ ఇచ్చి జాతీయ స్థాయికి పోటీ పడేలా తీర్చిదిద్దాలన్నారు. ప్రతి నియోజక`వర్గాలలో 5 కోట్ల వ్యయంతో గ్రీన్ బెల్ట్ స్టేడియం ల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. మంత్రివర్యుల చొరవతో జిల్లా స్థాయిలో ఖమ్మం నగరంలో సర్దార్ పటేల్ స్టేడి యంలో ఇండోర్ బాస్కెట్‌బాల్ కోర్టు, టెన్నీస్ కోర్టు, స్కేటింగ్ రింక్, అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలు సమకూర్చడం జరిగిందన్నారు. ఇలాంటి సౌకర్యా లు తెలంగాణలో ఒక్క హైద్రాబాద్ నగం ంలో తప్ప మరెక్కడ లేవని ఇప్పుడు మన ఖమ్మం నగర ంలో అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. ద





ఇటీవలే క్రికెట్ స్టేడి యంలో డే అండ్ నైట్ మ్యాచ్‌ల నిర్వహణకు ఫ్లడల్కైట్స్ ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో , పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్, నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్ కుమార్, జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్, అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, డి.సి.సి.బి. చైర్మన్ కూరాకుల నాగభూషణం, జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖర్ శర్మ, జిల్లా క్రీడా అధికారి పరంధామరెడ్డి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎంతో ఆసరాగా కల్యాణలక్ష్మీ, షాది ముభారక్ పథకం

### రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

ఖమ్మం, కెరటం న్యూస్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కల్యాణలక్ష్మీ, షాది ముభారక్ పథకం ద్వారా పేద ప్రజలకు ఆర్థిక చేయూత నందించి ఎంతో ఆసరాగా నిలుస్తుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం విడిఓస్ కాలనీ మంత్రి క్యాంపు కార్యాలయంలో ఖమ్మం నియోజకవర్గ పరిధిలోని ఖమ్మం కార్పొరేషన్‌లో- 83, రఘునాథపాలెం-8 మంది మొత్తం 91 మంది లబ్ధిదారులకు రూ.91.10 లక్షల విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు గారు దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆడపిల్లల తల్లిదండ్రులు ఆర్థికంగా ఇబ్బందిలు పడవద్దు అనే ఉద్దేశంతో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు. పేదలకు ఆర్థిక చేయూతనందించే క్యాక్రమాలను నిరంతరాయంగా అమలు చేయడం జరుగుతుందని అన్నారు. గతంలో పేద, నిరుపేద కుటుంబాల్లో ఆడ పిల్ల పెండ్లి చేయాలంటే అప్పుచేయాల్సి వచ్చేదని నేడు పేదింటి ఆడ పిల్ల పెండ్లికి రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు అండగా నిలిచి ఆర్థిక సహాయం అందించి తల్లిదండ్రులకు భరోసా కల్పించడం జరుగుతుందన్నారు. కళ్యాణ లక్ష్మీ/షాదిముబారక్ పథకం క్రింది నేటి వరకు 8315 చెక్కులకు గాను 78.21 కోట్ల పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మంత్రి లబ్ధిదారులకు భోజనాలు వడ్డించి, వారితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో నగర మేయోర్ పునుకొల్లు నీరజ, రెవిన్యూ డివిజన్ అధికారి రవీంద్రనాథ్, తహశీల్దార్ శైలజ , కార్పొరేటర్లు కర్నాటి కృష్ణ, కమర్తపు మురళి, వలరాజు,మాక్బుల్, పాలేపు విజయ, రుద్రగాని శ్రీదేవి,గజ్జల లక్ష్మి, రెవెన్యూ అధికారులు సిబ్బంది స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





# సింగరేణి మైనింగ్ ప్రభావిత ప్రాంతాల అభివృద్ధికి చర్యలు చేపట్టాలి

### కలెక్టర్ వి.పి. గౌతమ్

ఖమ్మం, కెరటం న్యూస్

సింగరేణి మైనింగ్ ప్రభావిత ప్రాంతాల అభివృద్ధికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం ఐడిఓసి లోని కాన్ఫరెన్స్ హాల్లో సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తో కలిసి అధికారులతో మైనింగ్ ప్రభావిత ప్రాంతాల అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మైనింగ్ ప్రభావిత ప్రాంతాల అభివృద్ధికి సింగరేణి ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. ఓల్డ్ ఎన్టీఆర్ కెనాల్ ను ప్రజల అవసరార్థం వినియోగంలోకి తేవాలన్నారు. యాతాలకుంట నుండి కిష్టారం వెళ్లే దారిలో హై లెవల్ వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. సింగరేణి మైనింగ్ లో పేలుడు ప్రభావంతో నష్టపోయిన ఇండ్ల సర్వే చేపట్టి వారికి ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలన్నారు. పునరావాస కాలని, సింగరేణి క్వార్టర్స్ దగ్గర వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లేందుకు రహదారి గురించి చర్యలు చేపట్టాలన్నారు. కిష్టారం లోని చెరువులకు వర్షాధారంతో నీరు వచ్చే వనరులు మైనింగ్ తో దెబ్బతిన్నందువల్ల అట్టి చేరువులకు నీరు చేరే మార్గం గురించి కార్యాచరణ చేయాలన్నారు. ఈ సమావేశంలో సింగరేణి జిఎం జే. రమేష్, కల్లూరు ఆర్డీవో సిహెచ్. సూర్యనారాయణ, ఏడి మైనింగ్ సంజయ్ కుమార్, సత్తుపల్లి ఏసీపీ రామానుజం, తహసీల్దార్ శ్రీనివాసరావు, మునిసిపల్ కమీషనర్ సుజాత, సింగరేణి పీవో వెంకటాచారి, ఇరిగేషన్ ఇఇ శ్రీనివాస రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కాలాన్ని అనుసరించి పనులు చేపట్టాలి

### రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల

ఖమ్మం, కెరటం న్యూస్

వ్యవసాయ కాలాన్ని అనుసరించి, వ్యవసాయ పనులను చేపట్టాలని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు అన్నారు. సోమవారం ఐడిఓసి లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తో కలిసి, వ్యవసాయ అధికారులు, విత్తన డీలర్లతో విత్తన పంపిణీపై చైర్మన్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్షేత్ర స్థాయిలో కావాల్సిన విత్తనాలు నాణ్యమైనవి, సకాలంలో అందించే బాధ్యత అధికారులపై ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యవసాయం పై ప్రత్యేక శ్రద్ధ వున్నదని ఆయన తెలిపారు. పచ్చి ఎరువు విత్తనాలు ఇండెంట్ ప్రకారం జిల్లాకు చేరుతాయన్నారు. అధిక దిగుబడి రావాలంటే ఏ రకమైన విత్తనాలు వాడాలో రైతులకు అవగాహన కల్పించాలన్నారు. పచ్చి ఎరువు విత్తనాల విషయంలో ఖమ్మం జిల్లా ప్రతి సంవత్సరం మొదటి స్థానంలో ఉన్నట్లు, ఈ సంవత్సరం మొదటి స్థానంలో వుండేలా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులను చైతన్య పరచి సొసైటీలు, పిఏసిఎస్ లు అమ్మకం ప్రారంభించాలన్నారు. డిమాండ్ ఉన్న రకాలకు కొరత లేకుండా చూడాలన్నారు. ప్రతి రకం పరీక్షల అనంతరం తెప్పించాలన్నారు. లాభసాటిగా ఉన్న రకాలపై రైతులతో చర్చించి, మంచి రకాలు పండించి, ఎక్కువ ఆదాయం పొందేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఆలస్యంగా విత్తడం వల్ల, ఆలస్యంగా పంట చేతికి వస్తుందని, దీంతో అకాల వర్షాలు, ప్రకృతి వైపరీత్యాలతో నష్టం సంభవించి, రైతులు నష్టపోతారని అన్నారు. మార్చి నెలాఖరు నాటికి పంట మొదలుపెట్టాలన్నారు. యాసంగి, వానాకాలం సీజన్లను అడ్వాన్స్ చేసుకోవాలన్నారు. ఎన్ఎస్ పి కాల్వ నీటిని బట్టి విత్తడం చేయడం ద్వారా చివరి ఆయకట్టు రైతులు ఆలస్యంగా విత్తడం చేస్తున్నారన్నారు. సాగునీటి గురించి వేచియుండక, విత్తనాలు నాటాలన్నారు. వ్యవసాయ అధికారులు ఈ దిశగా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. విత్తన అమ్మకాలు ముందస్తుగా ప్రారంభించాలన్నారు. అనుకరణ, పరీక్షలు పాస్ కానీ విత్తనాలు, షాపులు లేకుండా అమ్మే, లేబుళ్లు వేసి అమ్మే విత్తనాలపై నిఘా పెట్టాలని, కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. గతంలో వచ్చిన ఫిర్యాదులపై దృష్టి పెట్టాలని, చిల్లి నర్సరీలపై గట్టి నిఘా ఉంచాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయ నిర్మల, ఎస్బి ఏసీపీ ప్రసన్నకుమార్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారులు, విత్తన డీలర్లు తదితరులు పాల్గొన్నారు.